క్లుప్తంగా

చెత్త వేయడంపై జరిమానాలు

ఖమ్మం మామిళ్లగూడెం: రోడ్డు మీద చెత్త వేసినందుకు ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 17వ డివిజన్‌లో ఉన్న ఎస్‌వీఎం స్కూల్ యాజమాన్యానికి, 9వ డివిజన్‌లోని మై స్టోర్ దుకాణం వారికి రూ.1,000 చొప్పున మున్సిపల్ అధికారులు జరిమానాలు విధించారు. నగరంలో పరిశుభ్రతను కాపాడేలా అధికారులు చర్యలు తీసుకుంటుండగా.. అందరూ సహకరించాలని కోరారు.

కంప్యూటర్ ఆపరేటర్ నిరసన

నేలకొండపల్లి: మండలంలోని బైరవునిపల్లిలో ఇటీవల రేషన్ కార్డులు తొలగించిన విషయంలో రెవెన్యూ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ మల్లేష్ నిర్లక్ష్యం వలన జరిగిందని ఇటీవల విధులకు దూరం చేశారు. దీంతో బుధవారం ప్రభుత్వ రేషన్ డీలర్ ఇంటి వద్ద సదరు కంప్యూటర్ ఆపరేటర్ కుటుంబసభ్యులతో కలిసి నిరసనకు దిగారు. కాగా, డీలర్ ఇంటి వద్ద లేకపోవడంతో వెనుదిరిగారు.

డైరీ ఆవిష్కరణ

ఖమ్మం సహకారనగర్: తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ సంఘం డైరీని నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు మహ్మద్ జకీరుల్లా, పద్మావతి, చిన్నప్పయ్య, జాన్‌మిల్టన్, అధ్యాపకులు మాధవరావు, రవికుమార్, విజయ్‌కుమార్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్ లీకేజీ..

ఖమ్మం అర్బన్: ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 8వ డివిజన్ వైఎస్సార్ కాలనీలో బుధవారం పైపులైన్ లీకేజీ అయింది. సమాచారం తెలుసుకున్న మున్సిపల్ అధికారులు సంబంధిత పైపునకు వెంటనే మరమ్మతులు చేసి కాలనీవాసులకు నీటి వృథాను అరికట్టారు.

ఘనంగా ముగిసిన ఉర్సు ఉత్సవాలు



ఉత్సవాల్లో పాల్గొన్న మత పెద్దలు

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం శుక్రవారపేటలోని హజరత్ సయ్యద్ పీర్ గైబ్ షావలీబాబా ఉర్సు ఉత్సవాలు వైభవంగా ముగిశాయి. బుధవారం రాత్రి ఆనవాయితీ ప్రకారం తుమ్మలగడ్డలోని దర్గా సేవకుడు తాజ్ బాబా నివాసం నుంచి ఊరేగింపుగా బయలుదేరి దర్గాకు చేరుకోగా.. మత పెద్దలు, భక్తులు, ప్రత్యేక ప్రార్థనలు చేసి పునీతులయ్యారు.

ప్రాధాన్యత కల్పించాలి

ఖమ్మం మామిళ్లగూడెం: రాష్ట్రంలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో ముస్లిం, లంబాడీ సామాజిక వర్గాలకు ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్, పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ షేక్ అబ్దుల్ రహిమాన్ బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పార్టీ గెలుపులో అన్ని సామాజిక వర్గాల పాత్ర ఉన్నందున ప్రాధాన్యత కల్పించాలన్నారు.

ఎమ్మెల్యే అయిలయ్యకు..

ఖమ్మం మామిళ్లగూడెం: మంత్రి వర్గ విస్తరణలో ఆలేరు ఎమ్మెల్యే భల్లా అయిలయ్యకు స్థానం కల్పించాలని ఖమ్మం నగర కురుమ సంఘం డిమాండ్ చేసింది. బుధవారం ఖమ్మంలో జరిగిన సమావేశంలో కురుమ సంఘం నగర అధ్యక్షుడు దేవర వెంకన్న మాట్లాడుతూ.. బీసీలకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం కురుమకులానికి చెందిన అయిలయ్యకు స్థానం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో మలిగ గౌరిశంకర్, బిందం సైదులు, దయ్యాల రామమల్లేశం, కాటం కొమరయ్య, కృష్ణయ్య, యాదయ్య, నాగులు, మరాటి యాదయ్య, మొటికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మైక్‌సెట్ వితరణ

నేలకొండపల్లి: స్థానిక ప్రాథమిక పాఠశాలకు చల్లగుండ్ల కృష్ణమూర్తి జ్ఞాపకార్థం రూ.7 వేల విలువైన మైక్‌సెట్‌ను దాత చల్లగుండ్ల వెంకటరామయ్య చేతుల మీదుగా హెచ్‌ఎం అనంతు నరేంద్రకు అందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ కిట్ల పంపిణీ

నేలకొండపల్లి: రంజాన్ సందర్భంగా నేలకొండపల్లి పట్టణ ముస్లిం సోదరుల ఆధ్వర్యాన బుధవారం రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. పండుగను ప్రతీ ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకోవాలని ప్రతీ ఇంటికి అందిస్తున్నట్లు ముస్లిం ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమాల్, వాజీద్, అబ్దుల్ నబీ, రఫీ, జాన్ మోహ్మద్, షేక్ ఖాసింసాహెబ్, సత్తార్, సైదా, మస్తాన్, సలాం పాల్గొన్నారు. కాగా, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యాన పేద ముస్లింలకు తోఫా కిట్లు అందిస్తుందని బీజేపీ రాష్ట్ర మైనార్టీ ఈసీ సభ్యుడు షేక్ షర్ఫుద్దీన్ మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు.

ఆడపిల్ల భారం కాదు.. వరం !

ఆడపిల్లలు జన్మించిన తల్లిదండ్రులు భారంలా కాకుండా వరంలా భావించాలని అధికారులు సూచించారు. ఆడశిశువులకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను ప్రోత్సహించేలా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఆలోచనలతో 'మా పాప - మా ఇంటి మణిదీపం'పేరిట కొత్త కార్యక్రమాన్ని రూపొందించారు. ఇందులో భాగంగా జిల్లాలో ఆడపిల్లకు జన్మనిచ్చిన దంపతులను జిల్లా యంత్రాంగం తరఫున సన్మానించడంతోపాటుస్వీట్ బాక్స్, ప్రశంసా పత్రం ఇచ్చేలా నిర్వహించే ఆడపిల్ల జన్మోత్సవ వేడుకలను బుధవారం ప్రారంభించారు. ఈమేరకు వివిధ ప్రాంతాల్లో జిల్లా స్థాయి అధికారులు పాల్గొని తల్లిదండ్రులను సన్మానించారు. – సాక్షి నెట్‌వర్క్



తిరుమలాయపాలెం : కేశవాపురంలో ఆడపిల్ల కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న డీపీఓ పుల్లయ్య



ఖమ్మం రూరల్ : దంపతులను సన్మానిస్తున్న జీసీడబ్ల్యూఓ జ్యోతి, అధికారులు



నేలకొండపల్లి : చెరువుమాధారంలో శిశువు కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న డీఐఈఓ రవిబాబు



కూసుమంచి : పాలేరులో నాగమణి - నరేష్‌కు అభినందన పత్రం అందజేస్తున్న పౌరసరఫరాల శాఖ డీఎం శ్రీలత



రఘునాథపాలెం : ఈర్లపుడిలో తల్లిదండ్రులను సన్మానిస్తున్న జిల్లా ఉపాధి కల్పన అధికారి మాధవి

ఇక వన్ టైం సెటిల్‌మెంట్..

- కార్పొరేషన్, మున్సిపాలిటీల్లో పన్ను చెల్లింపుదారులకు అవకాశం
- వడ్డీపై 90 శాతం రాయితీ
- కేఎంసీలో 17,376 అసెస్‌మెంట్లకు వీలు



కేఎంసీ కార్యాలయం

ఖమ్మంమయూరిసెంటర్: ఆస్తి పన్ను చెల్లింపుదారులకు ప్రభుత్వం వన్‌టైం సెటిల్‌మెంట్ (ఓటీఎస్) అవకాశం కల్పించింది. కార్పొరేషన్‌తో పాటు మున్సిపాలిటీల్లో ఆస్తి పన్ను చెల్లింపుదారులకు వడ్డీపై 90 శాతం రాయితీని కల్పిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఆర్థిక సంవత్సరం పన్నుతో పాటు గత బకాయిలను కూడా చెల్లించిన వారికి ఈ రాయితీ దక్కనుండగా.. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 80 వేల అసెస్మెంట్లకు గాను ఇప్పటి వరకు 38 వేలకు పైగా పన్నులు చెల్లించారు. మరో 31 వేలకు పైగా అసెస్‌మెంట్‌లు పన్ను చెల్లించాల్సి ఉంది. వీరిలో 18 వేల అసెస్మెంట్ల వరకు రాయితీ అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటి వరకు రూ.27 కోట్ల వరకు ఆస్తి పన్నులు వసూలు కాగా.. మరో రూ.5 కోట్లకు పైగా వసూలు చేయాల్సి ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

విస్తృత ప్రచారం..

ప్రభుత్వం కల్పించిన రాయితీని వినియోగించుకునేలా అధికారులు బుధవారం నుంచి పన్ను వసూళ్ల కేంద్రాల్లో రాయితీపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ నెల 31 వరకే గడువు ఉండడంతో పన్నులు మొత్తం రాబట్టేలా ప్రణాళికలు చేస్తున్నారు. బిల్ కలెక్టర్లు బకాయిదారుల వద్దకు వెళ్లి ఓటీఎస్ గురించి వివరిస్తున్నారు. ఇక ప్రభుత్వ భవనాలకు సంబంధించిన బకాయిలపై దృష్టి సారిస్తున్నారు.

నిలిచిన సర్వర్..

ప్రభుత్వం ఓటీఎస్ ప్రకటించడంతో బుధవారం ఉదయం నుంచి పన్ను చెల్లింపులకు సంబంధించిన సర్వర్ నిలిచిపోయింది. పన్ను బకాయిదారుల వడ్డీపై రాయితీ కల్పించేందుకు వీలుగా సర్వర్‌లో అప్‌డేషన్ చేస్తుండడంతో సర్వర్ నిలిచిపోయిందని, తిరిగి గురువారం నుంచి పనిచేస్తుందని అధికారులు పేర్కొంటున్నారు. ఇక ఈ ఆర్థిక సంవత్సరం ముగింపునకు ఐదు రోజుల గడువు మాత్రమే ఉండగా.. చివరి రెండు రోజులు ప్రభుత్వ సెలవుదినాలు ఉండడంతో 29వ తేదీ లోపే పన్నులు మొత్తం రాబట్టాలని అధికారులు చూస్తున్నారు. కాగా, చివరి రెండు,మూడు రోజుల్లో సర్వర్లు మొరాయించే పరిస్థితి ఉంటుందని భావిస్తున్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం



మాట్లాడుతున్న సొసైటీ అధ్యక్షుడు నాగచంద్రారెడ్డి

ఖమ్మం అర్బన్: రైతుల సంక్షేమం కోసమే సంఘం పని చేస్తుందని టేకులపల్లి ఆంధ్రాబ్యాంక్ కర్షక సేవ సహకార సంఘం చైర్మన్ భీరెడ్డి నాగచంద్రారెడ్డి అన్నారు. బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఈనేపథ్యాన రుణమాఫీ అసంపూర్తిగా జరిగిందని పలువురు రైతులు ప్రస్తావించగా.. వారు సర్దిచెప్పారు. అనంతరం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం సుధాకర్, చీఫ్ మేనేజర్ గౌతమ్ అలెగ్జాండర్, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఉషశ్రీ, సీఈఓ బుర్ర అశోక్, డైరెక్టర్ ఎస్.సాకేత్‌కుమార్ తదితరులు మాట్లాడగా.. పాలకవర్గ సభ్యులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్డీఓను కలిసిన సీపీఎం ప్రతినిధి బృందం..

ఖమ్మం మామిళ్లగూడెం: రఘునాథపాలెం మండలంలోని శివాయిగూడెం కొత్త కాలనీలో పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు బై బ్యాక్‌కు వ్యతిరేకంగా సీపీఎం ఆధ్వర్యాన ఆందోళనలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఖమ్మం ఆర్డీఓ నర్సింహారావును బుధవారం సీపీఎం ప్రతినిధి బృందం కలిసి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కాలనీలో ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇళ్ల స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునేందుకు ఎదురుచూస్తున్నారన్నారు. కానీ గతంలో ఎంఆర్‌ఓ అట్టి స్థలాలను బైబ్యాక్ చేపడుతున్నట్లు తెలపడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారని, వారిని న్యాయం చేయాలని ఆర్డీఓకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు యర్రా శ్రీకాంత్, రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్.నవీన్ రెడ్డి, డివిజన్ నాయకులు ఎస్‌కె.సైదులు, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.


సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం

నేలకొండపల్లి: ముఖ్యమంత్రి సహాయనిధి(సీయంఆర్‌ఎఫ్) పేదల పాలిట వరంలా నిలుస్తోందని మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు అన్నారు. మండలంలోని పలు గ్రామాల వారికి నేలకొండపల్లిలో బుధవారం ఆయన మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డితో కలిసి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు. మంత్రి శ్రీనివాసరెడ్డి సిఫారసుతో ఈ చెక్కులు మంజూరయ్యాయని తెలిపారు. అనంతరం అనాసాగారానికి చెందిన మాజీ సర్పంచ్, కవి చిలకబత్తిని వీరబాబు ఇటీవల అవార్డులు అందుకున్న సందర్భంగా సన్మానించారు. నాయకులు శాఖమూరి రమేష్, భద్రయ్య, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, బొందయ్య, వాసవి, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, గరిడేపల్లి రామారావు, గుంబా బ్రహ్మం, కడియాల నరేష్, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

మధ్య గేట్ తెరవడంపై హర్షం

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మంలోని ప్రధాన ప్రాంతాల నడుమ వారధిగా రైల్వే మధ్య గేట్‌ను నెలల తర్వాత తెరవడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా త్రీటౌన్ పరిరక్షణ కమిటీ కన్వీనర్ గుండాల కృష్ణ, అధ్యక్షుడు సన్నె ఉదయ్‌ప్రతాప్ తదితరులు రైల్వే ఏడీఎన్ రమేష్‌బాబుకు బుధవారం పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. అయితే, శాశ్వత పరిష్కారానికి ఆర్‌యూబీ నిర్మించాలని కోరారు. కాగా, గేట్ తెరిచేందుకు కృషి చేసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, కేంద్ర మంత్రి బండి సంజయ్, వివిధ పార్టీల నాయకులు, చాంబర్ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిన్ని కృష్ణారావు, మెంతుల శ్రీశైలం, కార్పొరేటర్లు పసుమర్తి రామ్మోహన్, యల్లంపల్లి వెంకట్రావుతో పాటు కాళ్ల పాపారావు, మన్నెం కృష్ణ, వజినేపల్లి శ్రీనివాసరావు, యర్రా శ్రీనివాస్, కనకం భద్రయ్య, రవినాయక్, పాలడుగు పాపారావు, బొజెడ్ల రామ్మోహన్, పెనుగొండ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్ మృతిపై సమగ్ర విచారణ జరపాలి



ఖమ్మంగాంధీచౌక్: మాట్లాడుతున్న వేముల సత్యం

ఖమ్మం అర్బన్/ఖమ్మంగాంధీచౌక్: పాస్టర్ పగడాల ప్రవీణ్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ఖమ్మం ఖానాపురం కెనాల్ వద్ద మహాసేన పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యాన బుధవారం శాంతియుత ర్యాలీ నిర్వహించారు. అలాగే నగరంలోని పాకబండబజార్‌లోని క్రైస్తవ సంఘాల కార్యాలయంలో వివిధ సంఘాల ప్రతినిధులు సమావేశం నిర్వహించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా మహాసేన ప్రధాన కార్యదర్శి పసలపూడి రమేష్, జిల్లా క్రైస్తవ సంఘాల గౌరవ అధ్యక్షుడు వేముల సత్యం మాట్లాడుతూ.. పాస్టర్ మరణంపై ఉన్న అనుమానాలపై ప్రభుత్వం స్పష్టతనిచ్చి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో వివిధ సంఘాల ప్రతినిధులు, పాస్టర్లు మంద సంజీవరావు, ఎం.తిమోతి, నందిపాటి అభిషేక్, చల్లగుండ్ల రమేష్‌బాబు, నేలాల బాలస్వామి, బి.రమేష్‌పాల్, జేఎస్ ఫిలిప్స్, ఎం.చిన్న డేవిడ్, కె.జయరావు, కె.జయరావు, ఇమ్మానుయేలు, సురేష్, జాన్ వెస్లీ, అభిషేక్, జగన్, దానియేలు, విలన్స్, యేషయ్య, శరత్ పాల్, ఆది శారన్, చిన్న దేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

28న రైతు సత్యాగ్రహ దీక్ష

ఖమ్మం మామిళ్లగూడెం: రైతుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈనెల 28న కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద రైతు సత్యాగ్రహ దీక్ష నిర్వహిస్తున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు తెలిపారు. బుధవారం ఖమ్మం పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల సమస్యలను పరిష్కరించే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తూనే ఉంటామన్నారు. ఖమ్మం జిల్లాలో రైతు సంక్షేమాన్ని కాంక్షిస్తూ, వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ దీక్ష చేపట్టాలని భారతీయ కిసాన్ మోర్చా నిర్ణయించిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసేదాకా ఉద్యమం ఆగదన్నారు. ఉమ్మడి జిల్లా కన్వీనర్ చిలుకూరు రమేష్, ఖమ్మం జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు చావా కిరణ్, జిల్లా అధికార ప్రతినిధి నల్లగట్టు ప్రవీణ్‌కుమార్, రాష్ట్ర నాయకులు గుత్తా వెంకటేశ్వరావు, జిల్లా నాయకులు శ్యాంసుందర్, ఎల్లారావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

29 నుంచి జాతర మహోత్సవాలు..



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోరం

కామేపల్లి: మండలంలోని శ్రీ కోటమైసమ్మతల్లి ఉగాది జాతర మహోత్సవాలు ఈ నెల 29 నుంచి 31 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ దేవాదాయ శాఖ కార్యనిర్వాణాధికారి నల్లమోతు శేషయ్య తెలిపారు. కాగా, ఈ జాతరకు సంబంధించిన కరపత్రాలను బుధవారం ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ వ్యవసాయ, రైతుల సంక్షేమ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం జాతర ఏర్పాట్లు, భక్తులకు కల్పించే సౌకర్యాలను దేవాదాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకుని, ఇబ్బంది లేకుండా నిర్వహించాలని సూచించారు.

'రెడ్‌క్రాస్' ఎనలేని సేవలు

ఖమ్మం మామిళ్లగూడెం: సమాజానికి రెడ్‌క్రాస్ సంస్థ ఎనలేని సేవలు అందిస్తుందని సంస్థ చైర్మన్ డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్, వైస్ చైర్మన్ ఆర్.రవీందర్‌రావు తెలిపారు. బుధవారం ఖమ్మం వీడీఓస్ కాలనీలోని సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. సంస్థ ప్రతినిధులు సాధినేని జనార్దన్, గుదిమళ్ల సూర్యప్రకాశ్, తాతా రాఘవయ్య, రిటైర్డ్ డీఎస్పీ కేదాసు నరసయ్య, జెల్లా వెంకటేశ్వర్లు, ఉప్పలయ్య, మూలగుండ్ల శ్రీహరి, జెల్లా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సమ్మె విజయవంతం

ఖమ్మం మామిళ్లగూడెం: పట్టణంలో కార్పెంటర్ల యూనియన్ల జేఏసీ ఆధ్వర్యాన కార్పెంటర్ మేస్త్రీల సమస్యల పరిష్కారంతో పాటు పని రేట్లు పెంచాలని గత పది రోజుల నుంచి జరుగుతున్న సమ్మె విజయవంతమైంది. బుధవారం ముగింపు సభ మోతీనగర్‌లోని ఓ ఫంక్షన్ హాలులో నిర్వహించగా.. పలువురు జేఏసీ నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్పెంటర్స్ యూనియన్ల జేఏసీ నేతలు బాణాల చిన్న వీరబ్రహ్మాచారి, డి.పాపచారి, దిగజర్ల వెంకన్న, బాణాల వీరబ్రహ్మాచారి, సోమా నాగరాజుకుమార్‌లతో పాటు ధోనోజు శ్రీనివాసాచారి, నాగాచారి పాల్గొన్నారు.

బొడ్రాయి మళ్లీ ప్రతిష్ఠించాల్సిందే..

నేలకొండపల్లి: మండలంలోని రాయగూడెంలో బొడ్రాయి దెబ్బతిన్న విషయమై నెలకొన్న ప్రతిష్టంభన కొనసాగుతోంది. ఇటీవల రోడ్డు పనుల సందర్భంగా ఐజాక్ మిషన్ ఢీకొనడంతో బొడ్రాయి దెబ్బతినగా.. మిషన్‌ను గ్రామస్తులు అదుపులోకి తీసుకోవడంతో యజమాని పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం విదితమే. ఈమేరకు బుధవారం వేద పండితులను పిలిపించగా, బొడ్రాయి స్థానభ్రంశం చెందినందున తిరిగి ప్రతిష్ఠించాలని చెప్పారు. ఈమేరకు పరిహారం ఇవ్వాలని గ్రామస్తులు డిమాండ్ చేయగా, మిషన్ యజమాని ఒప్పుకోకపోవడంతో మిషన్‌ను ఇచ్చేది లేదని గ్రామస్తులు తేల్చిచెప్పారు. దీంతో వివాదం ఎటూ తేలలేదు.

హామీలు అమలు చేయాలని వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కూసుమంచి: మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలు కోరుతూ సీపీఎం ఆధ్వర్యాన బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ కరుణశ్రీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ.. ప్రజల పక్షాన తాము ముమ్ముందు పోరాటాలు, ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలుపుకోవాలని, లేని పక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మంతరావు, ఎడవెల్లి రమణారెడ్డి, నాయకులు బిక్కసాని గంగాధర్, ఎర్రబోయిన భారతి, తాళ్లూరి వెంకటేశ్వరరావు, కర్ణబాబు, గన్యానాయక్, వీరారెడ్డి, తాళ్లూరి రవి బాబు తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు..

ఖమ్మంరూరల్: మండలంలోని ఆరేకోడు, చింతపల్లి గ్రామాలకు చెందిన బీకేఎంయూ నాయకులు రైతులతో సంతకాల సేకరణ చేసి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం కార్యదర్శులకు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు ఆరెంపుల సైదులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఉప్పగండ్ల వెంకటేశ్వర్లు, వెంకన్న, పగిళ్ల వీరభద్రం, కొలిచలం శ్రీను, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ విముక్తి యోధుడు ధర్మభిక్షం

ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణ విముక్తి కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయక పోరాడిన యోధుల్లో బొమ్మగాని ధర్మభిక్షం ఒకరని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ కొనియాడారు. ధర్మభిక్షం 14వ వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించినసందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థి దశలోనే సమాజ చైతన్యం గురించి ఆలోచించిన ఘనుడని, కమ్యూనిస్టు పార్టీ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చినప్పుడు ధర్మభిక్షం కీలక భూమిక పోషించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రాబాబు, గీతపనివారల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దూసరి శ్రీరాములు, తొండల సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, సీహెచ్.సీతామహాలక్ష్మి, తోట రామాంజనేయులు, తాటి నిర్మల, యానాలి సాంబశివరెడ్డి, సైదా, మద్దోజు శ్రావణ్, ఇంద్రసేన, కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను విస్మరించిన పాలకులు

ఖమ్మం మామిళ్లగూడెం: రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పి.సుదర్శన్‌రావు అన్నారు. బుధవారం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన ఖమ్మం సుందరయ్య భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పూర్తిస్థాయిలో రుణమాఫీ, రైతు భరోసా అమలుచేయాలన్నారు. పసుపు, మిర్చి, వరి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు మాట్లాడుతూ.. పంటలకు సరైన గిట్టుబాటు ధరలు రాకపోవడంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, బండి రమేష్, కల్యాణం వెంకటేశ్వరరావు, భూక్యా వీరభద్రం, మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, జిల్లా కమిటి సభ్యులు, మండల కార్యదర్శులు పాల్గొన్నారు.

పాలాభిషేకం

ఖమ్మం మామిళ్లగూడెం: మాదిగ సంఘాల ఆధ్వర్యాన ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడం పట్ల బుధవారం ఖమ్మం జెడ్పీసెంటర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట రాష్ట్ర ప్రభుత్వ పాలక వర్గానికి మాదిగ సంఘాల నేతలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ చేసిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీలు, సభలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లంకా వెంకటేశ్వర్లు, మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మట్టి గురుమూర్తి, చర్మకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఇటికాల లత, ప్రైవేట్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు కొరకప్పు రామారావు, సకుర్తి వంశీ, అన్నపాక గురుమూర్తి, జంగం నరేష్, కుక్కల రమణ, నాగమణి, సంగీత, గోపి, ప్రవీణ్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి 'వన్ నేషన్-వన్ ఎలక్షన్'

కూసుమంచి: దేశాభివృద్ధిలో 'వన్ నేషన్ - వన్ ఎలక్షన్'కీలక అడుగని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు అన్నారు. బుధవారం పాలేరులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సంపద దుర్వినియోగం కాకుండా చూడడంతోపాటు ఆర్థికంగా బలపడాలని కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చిందన్నారు. దీన్ని పార్టీ శ్రేణులు ఇంటింటికి చేరవేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యకలాపాలను అడ్డుకునేందుకు బీజేపీ ముందుంటుందన్నారు. అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన కోటేశ్వరరావును మండల కమిటీ తరఫున సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ నున్నా రవికుమార్, జిల్లా కార్యదర్శి హట్యా నాయక్, మండల అధ్యక్షురాలు పుణ్యవతి, నాయకులు ప్రవీణ్, సుబ్బారావు, రవి రాథోడ్, మల్లారెడ్డి, మురళి, ఉపేందర్‌రెడ్డి , వెంకటేశ్వర్లు, మహేందర్, నరేష్, వెంకటరెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందులు..



ఖమ్మంసహకారనగర్: యూటీఎఫ్ ఆధ్వర్యంలో..



జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో..

ఖమ్మంసహకారనగర్/తిరుమలాయపాలెం/ఖమ్మంవ్యవసాయం: రంజాన్‌ను పురస్కరించుకుని బుధవారం వివిధ కార్యక్రమాల్లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈనేపథ్యాన నగరంలోని టీఎస్ యూటీఎఫ్ సంఘ కార్యాలయంలో, పశువైద్య, పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో, తిరుమలాయపాలెం మండలం జింకలగూడెంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. యూటీఎఫ్ ఆధ్వర్యాన నిర్వహించిన కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు, నాయకులు రంజాన్, పారుపల్లి నాగేశ్వరరావు, జీవీ నాగేశ్వరరావు, బుర్రి వెంకన్న, వల్లంకొండ రాంబాబు పాల్గొనగా, పశువైద్య, పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కేవీ నారాయణ, టీజీఓ ఉపాధ్యక్షులు డాక్టర్ అనంత హరీష్, పశువైద్య సంఘాల ప్రతినిధులు, వైద్యులు అశోక్, సంజీవ రెడ్డి, జగ్గూలాల్, రాజు, రాకేష్, సూపరింటెండెంట్ రఫీ, సలీం తదితరులు పాల్గొన్నారు. అలాగే జింకలగూడెంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి, తహసీల్దార్ రామకృష్ణ ఎంపీడీఓ సిలార్‌సాహెబ్, ఎస్‌ఐ జగదీష్, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణలతో పాటు బెల్లం శ్రీనివాస్, నరేష్‌రెడ్డి, కొప్పుల అశోక్, మంగీలాల్, ముస్లిం మత పెద్దలు.తదితరులు పాల్గొన్నారు.